# 3 బొచ్చుకుక్క

"ఒక జట్కా చాలదూ?" అన్నాడు మురళీధరుడు. "బాగుండదేమో" అంది మోహిని.

మోహిని బొజ్జమీద ముడతలు మూడూ మూడు పనసతొనలు. మోహినికళ్ళు రెండూరెండు కలవరేకులు. మోహినిపెదవు లతిపలచన. పోలుద్దామంటే పోలిక్కే దొరకడంలే దేమిని మోహిని శరీరం కొంచెం స్థూలమైనా పైని వివరించిన యంగసౌష్టవాన్నిబట్టి అందమైన దాన్నిగానే చెప్పొచ్చు. విశేషమింకోటి. ఆమె కోపెంపుడు బొచ్చుకుక్క వుంది. అది ఆమె అందానికోవిధమైన వన్నె తెస్తూవుంటుంది. అదెట్లా అంటారేమో? ఏమీ? శకుంతల లేళ్ళకు గఱిక పెట్టడంవల్ల ఆమెయొక్క మృదుల హృదయం తేటపడలే? ఆలాగే ఈమె ఆ బొచ్చుకుక్కను దువ్వడంవల్ల ఆమెకుగల జంతుప్రేమను ప్రకటిస్తూంటుంది. ఆచేష్టలో ఒకవిధమైన శృంగారాభినయం చూపట కవగాహన!

మురళీధరుడు రెండు జట్కాలు కుదిర్చేడు. ముందు జట్కాలో మోహిని, మోహినివెనుక బొచ్చుకుక్క కూర్చున్నారు. వెనుకజట్కాలో మురళీధరుడు కూర్చున్నాడు. గలగల గణగణ మువ్వలు—ఎడాపెడా కొరడా ఛువ్వాలు—రెండుజట్కాలూ—ముందు మోహినిజట్కా వెనకాల మురళీధరుని జట్కా పోతూవున్నాయి. పావు ఫర్లాంగు వెళ్ళేసరికి

ముందు జట్కావాడు "అమ్మగారూ కొంచెం ముందుకు్కకోండి, బండి వెనకబరువుగావుంది" అన్నాడు. మోహిని అటున్న కుక్కను ఇటు తన తొడలమీదుగా దాటించుకుంటూ ముందువైపుకు నెట్టింది. బండివాడు "కుక్కబరువు చాలదండీ! అమ్మగారూ! మీరుకూడా ముందుకు జరుగుండీ" అన్నాడు.

"మోహినికోక్కపం వచ్చింది." వెధవ జట్కాలు ముందుబరువు వెనుకబరువు పక్కబరువు పైనిబరువు అంటూ కుక్కను బండినుండి నేలకువిసిరి "ఆపు ఆపు" అని తాను దుడుంగున ఇవలకు జారింది, సగంలంగా మీదికి కెరటాలల్లే చుట్టుకుపొయ్యేటట్టు. వెంటనే వెనకవచ్చే జట్కాతోలేవాడు తన గుఱ్ఱాన్ని వెనక్కి లాగిపట్టి కుక్కకుగాని ఆమెకు గాని మోసంరాకుండా చూచేడు.

మురళీధరుడు దిగేడు. "ఏం" అన్నాడు. మోహిని "ఏమీలేదు" అని ఆవెనుకబండి కమ్మీలుచ్చుకు ఎక్కబోయింది. బండినొగ బండివాని పళంగా లేచిపోయింది. "అన్నయ్యా! ఏబండెన్నా ఇంతే!" అని తిరిగి ముందుబండి దగ్గరకువచ్చి "అన్నయ్యా! నీవు ముందెక్కకూకో" అంది. మురళీధరుడు బండెక్కాడు ఆమె చెప్పినట్టు. "కుక్క నందిపుచ్చుకో. నీకూ నాకూ మధ్యనుంటుంది." అంది. అని కుక్కనందించింది. మురళీ ధరుడు అందిపుచ్చుకున్నాడు. మోహిని మెల్లిగా కమ్మీలట్టుకు ఓతట్టు కాలెత్తి ఎక్కలేక ఎక్కలేక ఎలాఅయితేం అంది పుచ్చుకునీ అంది పుచ్చుకోనట్టుగా మురళీధరుని చెయ్యి అందపుచ్చుకుని ఆ బండిలోనే చివర కూర్చుంది. బండివాడు "చల్" అన్నాడు. గుఱ్ఱం దవుడుచ్చుకుంది. వెనకబండి ఉత్తదిగానే పోతూంది—"కుక్కనన్నా కూకోబెట్టండి అమ్మ

గారూ, కుక్కనన్నా కూకోబెట్టండి ఇందులో" అంటూ కూకేసేడు వెనక బండివాడు.

ముందుబండివాడన్నాడు "ఏలాగన్నా ఆడిడబ్బులు ఆడుచ్చు కుంటాడండి బాబూ ! మీకిరుగ్గా వున్నట్టుంది. ఆకుక్కనల్లా అందివ్వండి" అన్నాడు. మురళీధరుడు మోహినికేసి చూచేడు. మోహిని "ఇదు కేమిటిగాని" అని వెనకజట్కా ఆపమని దగ్గఱగారమ్మని కుక్కను అందిచ్చింది గొలుసుపాళంగా. గొలుసుపాళంగా ఆ బండివాడాకుక్కను అంది పుచ్చుకొని దాన్ని బండినడుంగా నిలబెట్టి బండి పెద్దపులిలా గిటూ అటూ గొలుసు బిగించి తోలేడు జట్కా హూషారుగా బహూ హూషారుగా. ఇష్ అని ఈలేసుకుంటూ !

ముందు జట్కావాడు "అయ్యోరు కొంచెం వెనక పీతిగానే వుండండి" అన్నాడు. "అన్నియః కొంచెం ఇసుకుంటాకూచో.ఆముండా కొడుకుని తగిలి కూకునేకన్నా నన్ను తగిలి కూకుంటూనే వయం". అంది మోహిని.

ఎక్కడ దించడమో జట్కావాళ్ళకు తోచదు. ఫలానాచోటే కని బండిలోవాళ్ళు చెప్పరు. సంజవెన్నెల లేత నీడ ముదురు వీడగా పరిఐ మిస్తూంది. "ఎక్కడకండీః" అంటే "మీకెందుకు తిన్నగా తోలుండి" అంటారు.

ఒక గుమ్మంముందు ఆపమన్నారు. చిట్టచిగురుకెల్లాగైతేం రెండు జట్కాలు ఆ గుమ్మంకా డాగినయి. బండిదిగి గుమ్మంఎక్కి తలుపు తట్టింది మోహిని. మోహిని బండి దిగడంతోనే వెనక జట్కాలోకుక్క కంగారుపడి పోతూంది. దిగడానికి మెట్లెక్కడానికి తానుగూడా తలుపు

బిరకడానికీ తహతహలాడి పోతూంది. జట్కావాడు కుక్కను విప్పేడు. అది గబగబా మోహిని కాళ్ళల్లోబడి ముట్టిపెట్టి తలుపులోంచి చూస్తోంది.

లోపలినుండి ఓ వృద్ధస్త్రీ తలుపు దీసి "అమ్మా! వచ్చావుటే! నీ కోసమే ఎదురుతెన్నులీదాకా చూచిచూచి ఇప్పుడే తలుపేసుకున్నాకు సున్నా." అంది.

మురళీధరుడు అరుగుకాని ఇంటెదురున్న కొబ్బరి చెట్టొంక చూస్తూన్నాడు. "అన్నియ్యా! ఇంట్లోకిరా!" అంది మోహిని. మురళీధరుడు బళ్ళవాళ్ళకు డబ్బులిచ్చి లోపలకు వెళ్ళిపోయాడు!

బళ్ళవాళ్ళ గుసగుసలు.

"ఇది భోగం హిమాచలం కూతురు గామోసురా! ఏంతమాసా చేసింది?"

"భోగందానికి అన్నియయేంటేసి?"

"బొచ్చు కుక్కను బొచ్చుకుక్క అంటావా ఊరకుక్కంటావా?"

"బొచ్చుకుక్కే."

"అలాగే అన్నియ."

—:0:—

రచన స్ఫురణ తొలి ప్రకటనము
1—3—1931 నరసాపురం "వినోదిని" లో